ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:31.08.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. స్వదేశీ ఉత్పత్తులను వినియోగించడం మన ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ అనే నినాదం దేశాభివృద్ధికి స్ఫూర్తి మంత్రమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

2. రాష్ట్రంలో పురపాలికలు, పంచాయితీలలో వెనుకబడిన తరగుతలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ రోజు శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

3.స్వయం సమృద్ధి, స్వావలంబన దేశాభివృద్ధికి దోహద పడతాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

4.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ నివేదికను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన సభలో ప్రవేశపెట్టారు. ఈ అంశంపై సభలో కొద్దిసేపటి క్రితం చర్చ ప్రారంభమైంది.

MAN KI BATH:

స్వతంత్ర్య భారతాన్ని నవ్య భారతంగా ఏకీకృతం చేయడంలో దేశ సమగ్రతను కాపాడంలో... సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి నిరూపమానమైనదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని ఆపరేషన్ పోలో ద్వారా దేశంలో విలీనం చేయడానికి ఆయన చేపట్టిన సైనిక చర్య విశేషమైనదని పేర్కొన్నారు. నిజాం, రజాకార్ల దురాగతాల వల్ల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తమ దార్శనిక దృక్పథంతో నిలువరించి.. హైదరాబాద్ సంస్థానానికి విమోచన కల్పించారని ఆయన గుర్తుచేశారు. ఆ నేపథ్యంలోనే సెప్టెంబర్ 17 హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోనున్నామని ఈరోజు ఆకాశావాణిలో ప్రసారమైన మన్ కీ బాత్ 125వ సంచికలో ఆయన అన్నారు.

BYTE: MODI

MAN KI BATH: స్వదేశీ వస్తువులు

స్వదేశంలో తయారైన వస్తువులను మనం వినియోగించుకోవడం అంటే.. మనల్ని మనం గౌరవించుకోవడమే అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. స్వదేశీ వస్తు ఉత్పత్తులను వినియోగించడం ఆత్మగౌరవానికి ప్రతీకగా దేశ ప్రజలందరూ భావించాలని పేర్కొన్నారు. స్వావలంభన భారత్ ను ఆవిష్కరించడంలో, స్వయం సమృద్ధి దేశాన్ని సాకారం చేయడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న పండుగలు, పర్వదినాల్లో అందరూ స్వదేశీ వస్తువుల ప్రాముఖ్యతను గుర్తించి, వాటినే వినియోగించాలని ఆయన కోరారు.

BYTE: MODI

MAN KI BATH: ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్

ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్ అనే నినాదం దేశ అభివృద్ధికి స్ఫూర్తిమంత్రమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ భావన క్రీడా రంగానికి కూడా వర్తిస్తుందని , క్రీడల ద్వారా జాతీయ సమైఖ్యతను, సద్భావనను సాధించవచ్చని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో జరుగుతున్న రాయల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్

టొర్నమెంట్ గురించి, శ్రీనగర్, దాల్ సరస్సులో జరిగిన మొట్టమొదటి ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ గురించి మన్ కీ బాత్ లో ఈ రోజు ఆయన ప్రధానంగా ప్రస్తావించారు.

BYTE: MODI

MAN KI BATH: ఫుట్ బాల్

మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా తాను ప్రస్తావించి విషయాలు ఎందరికో స్ఫూర్తి అందిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల తాను పాడ్ కాస్ట్ లలో పాల్గొన్నానని.. ఆ సందర్భంగా మధ్యప్రదేశ్ షాడోల్ గ్రామంలోని ఫుట్ బాల్ ఆటగాళ్ల విజయ గాథను ప్రస్తావించానని.. దానిని విన్న జర్మన్ ఫుట్ బాల్ కోచ్.. షాడోల్ క్రీడాకారులకు మెరుగైన శిక్షణను ఇవ్వడానికి ముందుకు రావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.

BYTE: MODI

MAN KI BATH: మోక్షగుండం

ఇంజినీర్లు కలలను సాకారం చేసే కర్మ యోగులని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వివిధ రంగాలకు చెందిన ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులుగా తమ ఆలోచనలకు ఆకృతి కల్పించి దేశ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సెప్టెంబర్ 15న నిర్వహించుకోనున్న సందర్భంగా.. మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ఇంజినీర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

BYTE: MODI

MAN KI BATH: సాంస్కృతిక సంప్రదాయాలు

భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా విశేషమైన ఆదరణను చూరగొంటున్నాయని ప్రధాన మంత్రి అన్నారు. ప్రపంచ నలుమూలల భారతీయ ఇతిహాసాలు, పురణాలకు సంబంధించిన

అంశాలు విస్తృతంగా వ్యాప్తిలో ఉండటం ఆనందకరమైన పరిణామంగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ఇటలీ, కెనడా, రష్యా దేశాల్లోని రామాయణ సంబంధిత విగ్రహాలు, వర్ణ చిత్రాల విశేషాలను ఆయన మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆవిష్కరించారు.

BYTE: MODI

రేవంత్ రెడ్డి:

రాష్ట్రంలో పురపాలక సంఘాల, పంచాయితీలలో వెనుకబడిన తరగుతలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు బిల్లులను శాసన సభ ఈ ఉదయం ఏకగ్రీవంగా ఆమోదించింది. పురపాలక సంఘాల సభ్యులు, అధ్యక్షులు, మేయర్ల స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రతిపాదించిన తెలంగాణ పురపాలికల చట్టం 2019 సవరణ బిల్లుతో పాటూ , పంచాయతీల రిజర్వేషన్‌పై అమలులో ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసేందుకు ఉద్దేశించిన తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం మూడో సవరణ బిల్లు 2025 కు శాసనసభ ఆమోదం తెలిపింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష BRSతో పాటూ, BJP, MIM, CPIలు ఈ బిల్లుకు మద్దతు ప్రకటించాయి.

సెప్టెంబరు నెలాఖరు నాటికి పంచాయితీ ఎన్నికలు జరగాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో.. BC లకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

BYTE సీఎం రేవంత్ రెడ్డి

MSL

KTR:

BC రిజర్వేషన్ల బిల్లుకు చట్టపరంగా అవరోధాలు ఎదురుకాకుండా ఉండాలంటే.. శాస్త్రీయ విధానాలు అవలంబించాలని, ఇందుకు పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకురావడమే పరిష్కారమని బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు అన్నారు.

BJP సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం తన చేతిలో ఉన్న BC సబ్ ప్లాన్, పదవుల పంపిణీలో BC ల నాయమైన వాటా ఇవ్వాలని సూచించారు.

MIM సభ్యులు జాఫర్ హుస్సెనీ మాట్లాడుతూ.. బిల్లుకు తమపార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు.

CPI కూడా మద్దతు ప్రకటించటంతో బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి.

MSL

ధర్మేంద్ర ప్రధాన్:

స్వయం సమృద్ధి, స్వావలంభన ద్వారా దేశం అభివృద్ధి సాధించి సురాజ్యంగా సాకారమవుతుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఈరోజు వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జింగుర్తిలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాందీపని గురుకులం నూతన భవనం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. దేశంలో ఎలాంటి మార్పు జరగాలన్నా.. ముందుగా గ్రామీణ ప్రాంతాల నుంచే ప్రారంభం కావాలని అందుకు గ్రామాల్లోని పాఠశాలలు ప్రధాన భూమిక పోషిస్తాయని అన్నారు. పాఠశాలలలో విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగాను తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

PTC, వికారాబాద్

అసెంబ్లీలో చర్చ ప్రారంభం:

కాళేశ్వరం ప్రాజెక్టు తప్పిదాలకు మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు బాధ్యులని పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సాయంత్రం మంత్రి శాసనసభలో కమిషన్ రిపోర్టును ప్రవేశపెట్టారు. పీసీ ఘోష్ కమిషన్ పారదర్శకంగా విచారణ నిర్వహించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కేంద్ర జలసంఘం అనుమతులు రాకుండానే.. ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టి.. కాంట్రాక్టులు అప్పగించారని మంత్రి అన్నారు. దాదాపు లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనంతో ప్రారంభించిన ప్రాజెక్టు.. నిరూపయోగంగా మారిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాగా, పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టుకు సంబంధించి సభలో చర్చ కొద్దిసేపటి క్రితం ప్రారంభమై .. కొనసాగుతోంది.

DESK